నిజం మా నైజం...!

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

RNI NO:TELTEL/2022/81794

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 348 | శుక్రవారం, 15 మే 2026 | పేజీలు - 8 | వెల : 3/-




## బండి భగీరథ్ ముందస్తు బెయిల్..వారం రోజులకు వాయిదా



**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్?పై హైదరాబాద్?లోని పేట్ బషీర్?బాద్? పోలీస్ స్టేషన్?లో పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం భగీరథ్ హైకోర్టును ఆశ్రయించాడు. గురువారం (మే 14) హైకోర్టులో ఈ పిటిషన్?పై విచారణ జరగగా.. భగీరథ్ తరుపున ప్రముఖ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. వాదనాలు విన్న న్యాయస్థానం వారం రోజులకు వాయిదా వేసింది. మధ్యంతర బెయిల్? పిటిషన్?పై శుక్రవారం (మే 15) విచారణ చేపడతామని పేర్కొంది. బాధితురాలు పుట్టిన రోజు డేట్స్?పై, గతంలో రాష్ డ్రైవింగ్ కేసులో అమ్మాయి మేజర్ అని పోలీసులు ఫైల్ చేసిన ఛార్జ్ షీట్ పట్ల పోలీసులు విచారణ జరపాలని హైకోర్టు ఆదేశించింది. వీటి ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది. అయితే, ముందస్తు బెయిల్ వచ్చే వరకు అరెస్ట్ చేయకుండా మధ్యంతర ఆదేశాలు ఇవ్వాలని భగీరథ్ తరుపు లాయర్ కోరగా.. మధ్యంతర బెయిల్?పై శుక్రవారం (మే 15) విచారణ చేపడతామని హైకోర్టు స్పష్టం చేసింది.

## బండి సంజయ్ కుమారుడి పైలుక్ ఔట్ నోటీసులు జారీ చేయాలి

- విదేశాలకు పారిపోకుండా చర్యలు చేపట్టాలి బాధితురాలికి న్యాయం చేయాలి
- ఆంధ్రాకు డబ్బులిచ్చి...తెలంగాణకు పొదుపు సూత్రాలు చెప్పిన పీఎం : కల్వకుంట్ల కవిత

2




## 'డబుల్ ఇంజిన్' సర్కారంటే పేపర్ల లీకేజీయేనా?

- 23 లక్షల మంది విద్యార్థుల భవితవ్యంతో చెలగాటం
- నాటి బీఆర్ఎస్ పాలనలో గ్రూప్ పరీక్షల పేపర్లు లీక్
- మూల్యాంకనంలో లోపాల కారణంగా 20 మందికిపైగా విద్యార్థుల ఆత్మహత్య
- సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించి 70 వేల ఉద్యోగాలిచ్చిన ఘనత కాంగ్రెస్‌దే..! : ప్రజా దర్బార్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2



# ఉబర్ ఎక్సలెన్స్ సెంటర్ విస్తరణ

- ఫ్యూచర్ సిటీలో కార్పొరేట్ ఆఫీస్
- సీఎంతో ఉబెర్ సీఈఓ దారా ఖోస్రోషాహి భేటీ
- పార్కింగ్ సమస్యపై దృష్టిపెట్టండి : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన

**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ:** ప్రధాన నగరాల్లో పెరుగుతున్న పార్కింగ్ సమస్యపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఉబర్ సంస్థకు సూచించారు. అవకాశం ఉంటే మల్టీలెవల్ పార్కింగ్ కేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఆయన కోరారు. బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉబెర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో) దారా ఖోస్రోషాహి నేతృత్వంలోని ప్రతినిధి బృందం భేటీ అయింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలంగాణలో ఉబెర్ సంస్థ వ్యాపార కార్యకలాపాలను దారా ఖోస్రోషాహి వివరించారు. హైదరాబాద్‌లో ఉబెర్ ఎక్సలెన్స్ సెంటర్ ను విస్తరిస్తున్నట్టు ఆయన తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన తొలి సెంటర్ ఇదేననీ, ఇక్కడ 600 మంది ఇంజినీర్లు పనిచేస్తున్నట్టు ప్రకటించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఉబెర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఆయన ముందుకు వచ్చారు. భవిష్యత్తులో మరింత విస్తరణకు ఆసక్తిగా ఉన్నామని దారా ఖోస్రోషాహి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ సహకారం ఉండాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. దేశంలోని ప్రధాన నగరాల్లో పార్కింగ్ ప్రధాన సమస్యగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఇది మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. మల్టీలెవల్ పార్కింగ్ కేంద్రాల ఏర్పాటు పై దృష్టి సారించాలని ఉబెర్ ప్రతినిధులకు సీఎం సూచించారు. మెట్రో స్టేషన్ల దగ్గర తగిన పార్కింగ్ సౌకర్యం లేదని తెలిపారు. దీని వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఈవీ చార్జింగ్ సెంటర్లతో పాటు పార్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని సీఎం సూచించారు. ముఖ్యమంత్రి సూచనపై తప్పకుండా అధ్యయనం చేస్తామని ఉబెర్ ప్రతినిధి బృందం తెలిపింది. హైదరాబాద్‌కు సమీపంలో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉబెర్ ప్రతినిధులకు వివరించారు. 30 వేల ఎకరాల్లో నిర్మించే ఈ సిటీ ప్రపంచంలోనే ప్రత్యేకమైనదన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన 500 కంపెనీలను ఫ్యూచర్ సిటీకి ఆహ్వానిస్తున్నామనీ, ఇప్పటికే పలు సంస్థలు తమ కార్యకలాపాల కోసం ముందుకు వచ్చాయని సీఎం తెలిపారు. శంషాబాద్ విమానాశ్రయానికి 25 కిలోమీటర్ల దూరంలోనే ఫ్యూచర్ సిటీ ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. గత డిసెంబర్‌లో ఇక్కడ నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో 100కు పైగా కంపెనీలు పాల్గొని పెట్టుబడులకు ముందుకు వచ్చాయని వివరించారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీలో ఉబెర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి సీఈఓ దారా ఖోస్రోషాహి ఆసక్తి చూపించారు. ఈ సమావేశంలో ఉబెర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ (సీబీవో) మధు కన్నన్, ఉబెర్ ఇండియా సౌత్ ఆసియా ప్రెసిడెంట్ ప్రభ్‌జీత్ సింగ్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ప్రవీణ్ నిప్పల్లి నాగ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు.

# నీట్ లీకేజీ మోడీ అసమర్థ పాలనే

**ముషీరాబాద్:వాస్తవ తెలంగాణ** నీట్-2026 ప్రశ్నాపత్రం లీకేజీ అక్రమాలు వెలుగులోకి రావడం కేంద్ర ప్రభుత్వ ఘోర వైఫల్యమఃc ఎసఎఫఐ జాతీయ సహాయ కార్యదర్శి ఎండీ అతిక్ అహ్మద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. నాగరాజు తీవ్రంగా విమర్శించారు. నీట్‌ను పారదర్శకంగా cర్వహించడంలో విఫలమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ వద్ద వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు ఉరి వేసుకుని నిరసన తెలిపారు. అనంతరం జాతీయ సహాయ కార్యదర్శి మాట్లాడుతూ నీట్-2026 పరీక్ష రద్దుతో పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నా యని, విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షను ఎటువంటి అదనపు ఫీజులు లేకుండానే సుప్రీంకోర్టు పర్యవేక్షణలో న్యాయ విచారణ జరిపి పారదర్శకంగా మళ్లీ నిర్వహించాలcని కోరారు. లీకేజీకి కారణమైన అధికారులు, మధ్యవర్తులు, కోచింగ్ మాఫియాను వెంటనే అరెస్ట్ చేయాలని, నష్టపోయిన విద్యార్థులకు మానసిక, ఆర్థిక పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాలకు తమ స్వంత ప్రవేశ పరీక్షలు నిర్వహించుకునే హక్కును కల్పించాలని, విద్యను




కార్పొరేట్ వ్యాపారంగా మార్చే విధానాలను ఉపసంహరించుకోవాలని స్పష్టం చేశారు. దేశ యువత భవిష్యత్తుతో ఆడుకుంటున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ.. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ, భారీ అక్రమాలు వెలుగులోకి రావడం మోడీ ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. సుమారు 22.79 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నేడు అంధకారంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2024లో జరిగిన పేపర్ లీక్ ఘటనపై అప్పట్లో కఠిన చర్యలు తీసుకోకపోవడంతోనే నేడు ఇంత పెద్ద కుంభకోణం పునరావృతమైందని, పరీక్షా వ్యవస్థను కేంద్రం కోచింగ్ మాఫియాకు, కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టిందని తెలిపారు. ఈ వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని, విఫలమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలcని లేదా పూర్తిగా ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఎం. మమత, రాష్ట్ర ఉపాధ్యక్షcలు డి. కిరణ్, కె. అశోక్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు భరత్, రమ్య, జూనుగరి రమేష్, హైదరాబాద్ నాయకులు నాగేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ చోరీ కేసు..ముగ్గురు అరెస్ట్

**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** కరీంనగర్‌లో పీఎంజే జ్యువెల్లరీలో చోరీ జరిగిన విషయం తెలిసిందే. తాజాగా ఆ కేసుకు సంబంధించిన వివరాలను కరీంనగర్ సీపీ గౌస్ ఆలం వివరాలను మీడియాకు వెల్లడించారు.నగల దుకాణం దోపిడీ కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.మొత్తం 161 తులాల బంగారం, 112 క్యారెట్ల వజ్రాభరణాలు చోరీకి గురయిందన్నారు. బంగారం దోపిడీ కేసులో సుబోధ్ సింగ్ ప్రధాన నిందితుడు అని పోలీసులు తెలిపారు. దోపిడీ తర్వాత రైలు, బస్సు ద్వారా తప్పించుకునేందకు ప్రయత్నించారు. దోపిడీకి రెండు నెలల క్రితమే రెక్కీ నిర్వహించారని పేర్కొన్నారు. ఈ గ్యాంగ్‌పై పలు రాష్ట్రాల్లో కేసులు ఉన్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్ ఝార్ఖండ్ రాష్ట్రాల్లో సుబోధ్ సింగ్ ముఠా చోరీలకు పాల్పడిందన్నారు. చాకచక్యంగా నిందితులను పట్టుకున్న పోలీసులను సీపీ అభినందించారు.



# బండి సంజయ్ కుమారుడి పైలుక్ ఔట్ నోటీసులు జారీ చేయాలి




**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోలీసులు లుక్ ఔట్ నోటీసులు జారీ చేసి విదేశాలకు పారిపోకుండా చర్యలు చేపట్టాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని టీఆర్ఎస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆమెమాట్లాడారు. బండి భగీరథ్ పై గంభీరమైన ఆరోపణలు వచ్చినప్పటికీ బండి సంజయ్ ప్రధానితో వేదిక పంచుకోవటం శోచనీయమని అన్నారు. బడాబాబుల పిల్లలు ఏం చేసిన సరే పోలీసులు చర్యలు తీసుకోరన్న అభిప్రాయం ప్రధాని సభతో ప్రజల్లోకి వెళ్లిందన్నారు. నిందితులను దేశం దాటించే అలవాటు బీజేపీకి ఉందని గుర్తు చేశారు. ప్రజ్వల్ రేవణ్న కేసులో అది నిరూపితమైందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా అత్యుత్సాహం కారణంగా బాధిత అమ్మాయి ఫొటోలు బయటకు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల ఫోటోలు బయటకు వస్తే వారు జీవితం నష్టపోయే ప్రమాదం ఉంటుం దన్నారు. ఫోటోలు పోస్ట్ చేసిన సోషల్ మీడియా ఎకౌంట్లను గుర్తించి వారిని అరెస్ట్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. రాజకీయాల్లో లేని బండి సంజయ్ కుమారుడి విషయంలో రాజకీయాలను చేయటం తనకు ఇష్టం లేదని బాధితురాలికి న్యాయం జరగాలన్నదే తన అభిమతమన్నారు.రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ కు జాతీయ హోదాపై మాట్లాడలేదనీ, హోదా విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదనీ, బీఆర్ఎస్ ప్రశ్నించలేదని విమర్శించారు. తెలంగాణకు పొదుపు సూత్రాలు చెప్పిన పీఎం ఆంధ్రాకు పైసలు ఇచ్చి వెళ్లిపోయారని మండిపడ్డారు. మహిళా బిల్లు, జన గణనలో కుల గణన గురించి ఒక్క మాట మాట్లాడలేదనీ, 16 రాష్ట్రాల్లో ప్రాజెక్ట్ లకు జాతీయ హోదా ఇచ్చి తెలంగాణకు ఎందుకు ఇవ్వరంటూ ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి కి జాతీయ హోదా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. దీనిపై తాము పోరాటం చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. అదే విధంగా బీసీ రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లులకు ఆమోదం తెలుపాలని మరోసారి డిమాండ్ చేశారు. జనగణ నలో కుల గణన కాలంతో పాటు సబ్ క్యాస్ట్, ప్రజల సామాజిక స్థితిగతులు తెలుసుకునేలా వివరాలు పొందుపర్చాలని కేంద్రాన్ని కవిత కోరారు. మహిళ బిల్లులో ఓబీసీ మహిళల సబ్ కోటా ఉ ండాల్సిందేన్నారు. పాలమూరు -- రంగారెడ్డి ప్రాజెక్ట్ కు జాతీయ హోదా విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ కవిత మండ పడ్డారు. నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి కి జాతీయ హోదా కోసం ప్రధాని మోడీకి లేఖ రాయాలని రేవంత్ ను కోరారు. ఇప్పటి వరకు కూడా పాల మూరు -- రంగారెడ్డి ప్రాజెక్ట్ విషయంలో ఒక్క రివ్యూ కూడా చేయలేదని కవిత విమర్శించారు. పోలవరం పూర్తి చేసేందుకు కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి గురువు చంద్రబాబు నాయుడిని చూసైన నేర్చుకోవాలని రేవంత్ కు సూచించారు. పాలమూరు -రంగారెడ్డి లాంటి పరిస్థితే ఉన్న అప్పర్ భద్రకు కూడా జాతీయ హోదా ఇచ్చారని కవిత గుర్తు చేశారు.గోదావరి నీటి వాటాలో పావు శాతం, కృష్ణాలో అర శాతం కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగంలోకి తేవడం లేదని కవిత విమర్శించారు. ఆంధ్రాలో మాత్రం వాళ్ల వాటాకు మించి నీళ్లు వాడుకునేలా ఏర్పాట్లు చేసుకున్నారన్నారు. బీఆర్ఎస్ హయాంలో రూ.1.89 లక్షల కోట్లు ఖర్చు కాగా ఇప్పుడు కాంగ్రెస్ కూడా పెద్ద ఎత్తున డబ్బు ఖర్చు చేస్తుందని కానీ నీళ్లు మాత్రం వాడుకునే వ్యవస్థను ఏర్పాటు చేయలేకపోయారని మండిపడ్డారు. తాము అధికారంలోకి వచ్చాక తెలంగాణ లో సాగు యోగ్యమైన ప్రతి గుంటకు నీళ్లు ఇస్తామని కవిత చెప్పారు. ఇందుకోసం వాటర్ కమిషన్ ను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి మూడు వేల ఎకరాలకు ఒక లష్కర్ ను నియమిస్తామని చెప్పారు. తెలంగాణలో ఉన్న అన్ని నదులపై వందేళ్లు పటిష్టంగా ఉండేలా గేట్లతో కూడిన చెక్ డ్యామ్ లు కడుతామన్నారు. ఈ నెల 20 నుంచి చేపట్టబోయే జెండా పండుగ పార్టీ నిర్మాణానికి పునాది అని కవిత అన్నారు. పలు నియోజకవర్గాల్లో జెండా పండుగకు తాను హాజరవుతానని చెప్పారు. జెండా పండుగ నిర్వహణ ఆధారంగా పదవులు ఇస్తామని చెప్పారు. బీసీలకు చట్టసభలు, విద్య, ఉద్యోగాల్లో 50 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడుతామని చెప్పారు. అన్ని రాష్ట్రాలు తిరిగి ఈ అంశంపై తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. పది రూపాయల డైపర్ కూడా లీక్ కావటం లేదని, అలాంటి నీట్ పేపర్ ఎలా లీక్ అవుతుందని **ప్రశ్నించారు.**

రైల్వే కోర్టుకు హాజరైన కల్వకుంట్ల కవిత

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డిలో రైల్ రోకో చేసిన కేసులో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవిత బుధవారం రైల్వే కోర్టుకు హాజరయ్యారు. నాంపల్లిలోని మనోరంజన్ కాంప్లెక్స్ లో గల సికింద్రాబాద్ సెకండ్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు మేజిస్ట్రేట్ సమన్లు జారీ చేయడంతో వ్యక్తిగతంగా హాజరయ్యారు. కేసు తదుపరి విచారణ జూలై 17న నిర్వహిస్తామని మేజిస్ట్రేట్ ప్రకటించారు. విచారణ అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు ఉ ద్యమం కొనసాగిస్తామన్నారు.

# 'డబుల్ ఇంజిన్' సర్కారంటే పేపర్ల లీకేజీయేనా?




ఖమ్మం **వాస్తవ తెలంగాణ**:డబుల్ ఇంజన్ సర్కార్‌గా చెప్పుకునే కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నీట్ పరీక్ష పేపర్ల లీకేజీయే నిదర్శనమని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలైన రాజస్థాన్, మహారాష్ట్రలో పరీక్షకు 48 గంటల ముందు పేపర్లను లీక్ చేశారని, దేశవ్యాప్తంగా 23 లక్షల మంది విద్యార్థుల భవితవ్యాన్ని రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో నీట్ పేపర్ల లీకేజీ ఏ విధంగా జరిగిందో నాటి బీఆర్ఎస్ హయాంలోనూ గ్రూప్- 1 మొదలు గ్రూప్-4 వరకు ఎగ్జామ్ పేపర్ల లీకేజీ, పరీక్షలు రద్దు కావటం చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గ్రూప్స్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించి 70 వేల మందికి ఉ ద్యోగాలు ఇచ్చామని చెప్పారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్లచెరువు క్లస్టర్‌లో బుధవారం నిర్వహించిన 'ప్రజాదర్బార్' సభలో మంత్రి మాట్లాడారు.

**నీట్ పరీక్ష పేపర్ల లీకేజీపై మంత్రి ఆగ్రహం**

నీట్ పరీక్షా పత్రాల లీకేజీపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పరీక్షకు 42 గంటల ముందే పేపర్లు బయటకు రావడం దారుణ మన్నారు. దేశ వ్యాప్తం గా 23 లక్షల మంది మన రాష్ట్రంలో 70 వేల మంది విద్యార్థులు ఈ పరి ణామంతో రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకో వాలని, నష్టపోయిన విద్యార్థు లను ఆర్థికంగా ఆదుకో వాలని డిమాండ్ చేశారు.

**జూన్ 2 నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

జూన్ 2 నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. తొలి విడత నాలుగున్నర లక్షల ఇండ్లు పంపిణీ చేశామన్నారు. మూడు, నాలుగో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు సైతం ఉంటుందన్నారు. ఇప్పటివరకు నిర్వహించిన ప్రజా దర్బార్ సభల్లో అత్యధికం గా ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పింఛన్లు, సాదా బైనామా దర ఖాస్తుల పరిష్కారం, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు, గ్యాస్ సబ్సిడీ కోసం అత్యధికం గా దరఖాస్తులు వస్తున్నట్టు వివరిం చారు.

జీళ్ళచెరువు క్లస్టర్ పరిధి లోని 13గ్రామ పంచాయతీ ల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి మంత్రి పొంగులేటి జిల్లా కలెక్ట ర్, జిల్లా ఉన్న తాధికా రులతో కలిసి రాత్రి 10 గంటల వరకూ దరఖాస్తు లు స్వీకరించారు. న్యాయమైన ప్రతి సమస్యనూ 100 శాతం పరిష్కరిస్తా మని భరోసా ఇచ్చారు. ఇప్పటి వరకు 10 క్లస్టర్లలో నిర్వహించిన ప్రజా దర్బార్ సభల్లో రెండు వేల దరఖా స్తులకు పైగా వచ్చాయని కలెక్టర్ దివాకర తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డి, ఆర్డీవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**గత ప్రభుత్వ హయాంలోనూ..**

తెలంగాణలో గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలోనూ గ్రూప్-1 నుంచి గ్రూప్-4 వరకు అన్ని పేపర్లూ లీక్ అయ్యాయని మంత్రి అన్నారు.

ఆనాటి మంత్రుల పీఏలే జిరాక్స్ సెంటర్లలో పేపర్లు అమ్మారని తెలిపారు. ఆనాడు ఇంటర్ ఫలితాల తారుమారు వల్ల 28 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తోందని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే నియామక సంస్థలను ప్రక్షాళన చేసి, పారదర్శకంగా 70 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని చెప్పారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** ఇర్గిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నాగన్న కుమారుని వివాహ వేడుకల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు.జె ఆర్ కె ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ వివాహ కార్యక్రమంలో వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం జర్నలిస్టు షౌకత్ అలీ కోడలు వివాహ వేడుకల్లో కూడా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి తదితరులు ఎమ్మెల్యేతో కలిసి పాల్గొన్నారు.

# టి పి సి సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన బండి రమేష్




**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** టిపిసిసి ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గురువారం టి పి సి సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బొకే ఇచ్చి శాలువా కప్పి సన్మానించారు. కమ్మ కార్పొరేషన్ చైర్మన్ గా పార్టీ తరపున సపోర్ట్ చేసినందుకు రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్పొరేషన్ ద్వారా కమ్మ కులం లోని పేదవారికి సహాయ సహకారాలు అందించి రాజకీయంగా ఆర్దికంగా అభివృద్ధి చెందేలా చూడాలని మహేష్ కుమార్ ఈ సందర్భంగా రమేష్ కు సూచించారు.

# అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న వారికి ఎల్‌ఓసి అందజేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సదాశివపేట పట్టణానికి చెందిన బొడుగు స్వరూప అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (నిమ్స్)లో చికిత్స పొందుతున్నారు. చికిత్స ఖర్చుల కారణంగా కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు.బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ రూ.1 లక్ష 25 వేల రాజ ఆర్థిక సహాయం మంజూరుకు కృషి చేసి, సంబంధిత చెక్కును సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా స్వరూప కుటుంబ సభ్యులు తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ జాఫర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా జరిగిన పులిమామిడి మమత రాజు పెళ్లిరోజు వేడుకలు





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి మమత రాజు దంపతుల పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి కుటుంబ సభ్యులు స్నేహితులు అభిమానుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా దంపతులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు స్వీకరించారు. పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పులిమామిడి మమత రాజు దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దంపతులు ఇలాగే ఆనందంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వేడుకల్లో పాల్గొన్న అతిథులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేయగా, కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది. అభిమానులు పూలమాలలు వేసి దంపతులను సన్మానించారు. ఈ వేడుకలు స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వరుస మోటర్ సైకిల్ దొంగతనలు చేస్తున్న దొంగ అరెస్ట్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో వరుసగా మోటార్ సైకిల్ దొంగతనాలు చేస్తున్నటువంటి వ్యక్తిని సదాశివపేట పోలీసులు పట్టుకొని అతడి నుంచి మూడు ద్విచక్రవాహనలను స్వాధీనం చేసుకున్నారు. సదాశివపేట పట్టణ ఇన్స్పెక్టర్ డి వెంకటేష్ కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. నేరస్తుడు ఇబ్రహీతాబాద్ గ్రామానికి చెందిన బలరాం సంగమేశ్వర్ అను అతను జల్సాలకు, మద్యానికి అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకొని ఇదే నెలలో ఇబ్రహీతాబాద్ గ్రామంలో పల్సర్ బైక్, ఆత్మకూరు గ్రామంలో గ్లామర్ బైక్, సదాశివపేట పట్టణంలో స్ప్లెండర్ ప్లస్ బైక్ ని దొంగతనం చేసినట్లు పోలీసులు గుర్తించారు. అతని వద్ద నుండి మూడు బైకులను స్వాధీనం చేసుకొని నేరస్తుడిని రిమాండ్ కు తరలించినట్లు సదాశివపేట ఇన్స్పెక్టర్ డి.వెంకటేష్ తెలిపినారు దొంగలను పట్టుకున్న ఐడి పార్టీ కానిస్టేబుల్ వెంకటేశం అమానుల్లా నహీద్ పాష మల్లేశంను ఇన్స్పెక్టర్ అభినందించారు.

# సదాశివపేట బాధిత కుటుంబానికి హార్థిక భరోసా కల్పించేందుకు ఎమ్మెల్యే చింతల ప్రభాకర్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణానికి చెందిన బొడుగు స్వరూప అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ నిమ్స్ లో చికిత్స పొందుతున్నారు. చికిత్స ఖర్చుల కారణంగా కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ రూ.1 లక్ష 25 వేల లోను ఆర్థిక సహాయం మంజూరుకు కృషి చేసి, సంబంధిత చెక్కును సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా స్వరూప కుటుంబ సభ్యులు తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ ఏసిపి వెంకటరెడ్డి సమక్షం లో కాలనీల అధ్యక్షులతో భద్రత సమీక్షా సమావేశం...






**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని కాలనీల ప్రెసిడెంట్ లతో కమ్యూనిటీ సమావేశం ఏర్పాటు చేసిన కుషాయిగూడ పోలీసులు ఏసీపీ వెంకట్ రెడ్డి సమక్షంలో కాలనీల భద్రతకు సంబంధించి ముఖ్య సూచనలు చేశారు. సైబర్ క్రైమ్, యాంటీ డ్రగ్స్, మేడ్ సర్వెంట్స్ నిర్వహణ,రోడ్డు భద్రత, మహిళల భద్రత,వేసవి సీజన్ దొంగతనాల నివారణపై అవగాహన కల్పించారు. కాలనీల ప్రజలను అప్రమత్తం చేస్తూ శాంతి భద్రతల విషయంలో పోలీసులకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా ప్రస్తుతం నగరంలో జరిగిన సంఘటనల దృష్ట్యా నేపాలీ సర్వెంట్ల విషయంలో జాగ్రత్తలు వహించాలని ఎక్కడైనా ఉంటే పోలీసుకు సమాచారం అందించాలని కోరారు.కార్యక్రమంలో సీఐ భాస్కర్ రెడ్డి, డి ఐ వెంకటేశ్వర్లు,వివిధ అంశాల మీద మట్లాడడము జరిగింది.ఈ కార్యక్రమం లో ఎస్సైలు సాయిలు,సుధాకర్ రెడ్డి,వెంకన్న,సతీష్, విజయ్, సి డి డబ్ల్యూ ఈ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో రూ. 27 కోట్ల అభివృద్ధి పనులు - కమీషనర్‌తో ఎం పి ఆర్ భేటీ..



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్, బీరప్ప గడ్డ, రామాంతపూర్, హబ్సిగూడ, చిలకనగర్, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్లలో రూ. 27 కోట్లతో గ్రేవ్ యార్డ్ పనులు, స్ట్రోమ్ వాటర్ డ్రైన్లు మరియు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు.ఈ పనులకు నిధులు మంజూరు చేయాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మల్కాజ్‌గిరి కార్పొరేషన్ కమీషనర్ వినయ్ కృష్ణ రెడ్డి ని కలిశారు. ముఖ్యమంత్రి , మంత్రి శ్రీధర్ బాబు చొరవతో నియోజకవర్గంలో మౌలిక వసతులు కల్పించి ప్రజల చిరకాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కృషి చేయాలని, వర్షాకాలం లోపు డ్రైనేజీ, రోడ్ల సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రఫీక్, ఉపేందర్ రెడ్డి, కంది శ్రవణ్ రెడ్డి, ఆకారపు అరుణ్ పటేల్, వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఆగం రెడ్డి, రాజేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# HMWS & SB హెచ్ ఎం డబ్ల్యూఎస్ఎస్ ఎండి. అశోక్ రెడ్డి కి వినతి పత్రం అందించినా..

## ---మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్

**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం చర్లపల్లి మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఆధ్వర్యంలో గతంలో కార్పొరేటర్ స్పెషల్ బడ్జెట్ కింద UGD ఖిఅండర్ గ్రౌండ్ డ్రైనేజీరి పనులకు మంజూరు కోరుతూ వినతి పత్రం అందించారు.

**మంజూరు కోరిన ప్రాంతాలు:**

**కార్పొరేటర్ స్పెషల్ బడ్జెట్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మంజూరు:**

1. సాయి కృష్ణ ఎన్‌క్లేవ్ 2. సుభోదయ కాలనీ 3. కుషాయిగూడ 4. మీనాక్షి నగర్

అలాగే ఎమర్జెన్సీ కింద గతం లో మంజూరు కోరిన కాలనీ లు

1. నెతాజీ నగర్ 2. వి, ర్ కాలనీ 3. లోకమాతా కాలనీ 4. కాలనీ 5. డాక్టర్స్ కాలనీ 6. కుషాయిగూడ 7. మీనాక్షి నగర్ 8. శిషుమందిర్ కుషాయిగూడ 9. పూకట్ నగర్ 10. కృష్ణ రెడ్డి కాలనీ

**హనుమాన్ నగర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సైట్ మార్పు**

ఈ కాలనీ లోని యు జి డి పనులను మంజూరు విషయమై అశోక్ రెడ్డి ని బొంతు శ్రీదేవి యాదవ్ కోరగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు తక్షణం మంజూరు చేయాలని అశోక్ రెడ్డి కోరారు. అలాగే వేసవి కాలం దృశ్య కొన్ని కాలనీలలో నేటి సరఫరా తక్కువగా ఉందని నీటి సరఫరా సమయం పెంచాలని బొంతు శ్రీదేవి అశోక్ రెడ్డి ని కోరడం జరిగింది.




# ఆదాచేద్దాం.. ఇంధనం!



## ప్రధాని బాటలో ఏపీ, తెలంగాణ సీఎంలు


**పొదుపు మంత్రం పాటిస్తున్న ముఖ్యమంత్రులు**

- కాన్వాయ్‌లలో కోత విధించిన చంద్రబాబు, రేవంత్
- మంత్రులకు సైతం వాహనాలు కట్
- ప్రభుత్వ ఉద్యోగులకు వాహన షేరింగ్ ప్రతిపాదన
- పగటిపూట ఏసీలు కట్.. సోలార్ పవర్‌కు ప్రాధాన్యం
- వాహనశ్రేణిలో విద్యుత్ వాహనాలపై మొగ్గు





పశ్చిమాసియాలో చోటుచేసుకున్న ఉద్రిక్తతలు, అంతర్జాతీయంగా ఇంధన ధరల పెరుగుదల నేపథ్యంలో దేశంలో పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈ క్రమంలో దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇంధన పొదుపు చర్యలను చేపట్టడంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు అడుగులు వేస్తున్నారు. సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండటంతో పాటు ప్రభుత్వ ఖర్చులను తగ్గించడమే లక్ష్యంగా ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నారు.



## ఆంధ్రప్రదేశ్‌లో సగానికి తగ్గుతున్న కాన్వాయ్‌లు..

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తమ భద్రతా వాహనాల శ్రేణిని (కాన్వాయ్) గణనీయంగా తగ్గించుకోవాలని నిర్ణయించారు. సాధారణంగా ముఖ్యమంత్రులు, మంత్రులు పర్యటించే సమయంలో పెద్ద సంఖ్యలో వాహనాలు వెంట రావడం సహజం. అయితే ఇకపై జిల్లాల్లో పర్యటించేటప్పుడు తమ కాన్వాయ్‌లలో ఉండే వాహనాల సంఖ్యను 50 శాతానికి తగ్గించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కేవలం వీరు మాత్రమే కాకుండా, మంత్రులు, ఇతర వీఐపీలు కూడా సాధ్యమైనంత తక్కువ వాహనాలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇక ప్రభుత్వ కార్యాలయాలలో పగటి సమయంలో ఏసీలు వేయరాదని ఆదేశాలిచ్చారు. సోలార్ పవర్ తో నడిచే కార్యాలయాలకు మినహాయింపు ఇచ్చారు.. ఇక ఉన్నతస్థాయి ఉద్యోగులు షేరింగ్ కార్లను మాత్రమే వినియోగించాలని కోరారు.. సాధ్యమైనంతవరకు కార్యాలయాలకు వచ్చేందుకు ప్రజారవాణ వ్యవస్థను విని యోగించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.





### పవన్ కల్యాణ్ సైతం...

ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా పొదుపు చర్యలు పాటిస్తూ ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని, అదే బాటలో రాష్ట్రంలోనూ ఈ విధానాన్ని కొనసాగించాలని పవన్ కల్యాణ్ తన కార్యాలయం ద్వారా వెల్లడించారు. ఈ నిర్ణయం పట్ల సోషల్ మీడియా వేదికగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. గురువారం జరగనున్న క్యాబినెట్ భేటీలో ఈ పొదుప చర్యలకు సంబంధించి మరిన్ని కీలక విధాన నిర్ణయాలు ప్రకటించే అవకాశం ఉంది.

### సీఎం రేవంత్ రెడ్డి కూడా..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా తన కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను కుదించుకోవాలని భావిస్తున్నారు. ప్రస్తుతం ఆయన కాన్వాయ్‌లో సుమారు 9 వాహనాలు ఉండగా, వాటిని 4 నుంచి 5 వాహనాలకు పరిమితం చేసేలా కసరత్తు చేయాలని భద్రతా విభాగం పోలీసు అధికారులకు సూచించినట్లు సమాచారం. ఆయన తన నివాసం నుంచి ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీకి వెళ్లే క్రమంలో కేవలం మూడు వాహనాలతోనే ప్రయాణించడం ద్వారా తన సంకల్పాన్ని చాటుకున్నారు. ఈ అంశంపై రాబోయే రెండు రోజుల్లో స్పష్టత రానుంది, తద్వారా మంత్రుల కాన్వాయ్‌లలో కూడా వాహనాల సంఖ్య తగ్గే అవకాశం ఉంది.

# సంగారెడ్డిలో రూ.650 కోట్ల పెట్టుబడితో 44 ఎకరాల్లో భారీ ఫుడ్ ఇండస్ట్రీ మహిళలకు ఉపాధి అవకాశాలు











**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కేజేఎస్ యూనిట్ శ్రీకారం1,500 మందికి స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలుజగ్గారెడ్డి, నిర్మల కృషితో ముందుకు వచ్చిన ప్రాజెక్ట్ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సాహం తోమంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర్ రాజనర్సింహవివేక్ వెంకటస్వామి సహకారంతో సంగారెడ్డి కి తరలివచ్చిన పరిశ్రకొండాపూర్ మండలం తొగర్పల్లి, అలియాబాద్ గ్రామం లోకేజేఎస్ పరిశ్రమ కు నేడు శంకుస్థాపన చేయనున్న పరిశ్రమలుఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ స్థానిక యువతకు ఉపాధి తెలంగాణ పారిశ్రామికాభివృద్ధికి ఊతంకాన్ఫెక్షనరీ నుంచి బేవరేజెస్ వరకు విస్తృత ఉత్పత్తుల తయారీ పాశమైలారం తర్వాత తొగర్పల్లిలో మరో భారీ యూనిట్ సంగారెడ్డి నియోజకవర్గంలో మహిళలకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించే మరఆధ్వర్యంలో కొండాపూర్ మండలంతొగర్పల్లిఅలియాబాద్ ప్రాంతంలో కేజేఎ పేరుతో సమగ్ర ఆహార పానీయాల తయారీ కేంద్రానికి రేపు మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి లుభూమిపూజ చేయనున్నారు. సుమారు రూ.650 కోట్ల పెట్టుబడితో 44 ఎకరాల్లో నిర్మించనున్న ఈ పరిశ్రమ ద్వారా దాదాపు 1,500 మందికి పైగా ప్రత్యక్ష ఉపాధి లభించనుండగా, మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రస్తుతం పాశమైలారం యఋానిట్ లోనే వందలాది మహిళలు పనిచేస్తుండటం విశేషంసంగారెడ్డి నియోజకవర్గం లో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యం తోఇక్కడే పరిశ్రమ నెలకొల్పాలని టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి లు కోరారని, వారి కృషి తోనే పరిశ్రమ స్థాపన కు ముందుకు వచ్చామని పరిశ్రమ ప్రతినిధులు తెలియజేశారు.

## సదాశివపేట ఎనిమిదో వార్డ్ దుర్గమ్మ పోచమ్మ ఆలయానికి భూమి పూజ



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ఎనిమిదో వార్డ్ లో దుర్గమ్మ పోచమ్మ ఆలయం లేనందున అందరికీ కాలనీకి దూరంగా ఉండడంతో అందరి ఇబ్బందిని గమనించి కాలనీ పెద్దలు మరియు వార్డ్ కౌన్సిలర్ సమక్షంలో కాలనీవాసులు నాయకులు ఆలయ ఏర్పాటు నిమిత్తం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు

## అణుపురం కాలనీ లో డ్రైనేజీ సమస్యలపై ఎమ్మెల్యే తో సమావేశం..

### -పాల్గొన్నా మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని అణుపురం సొసైటీ ప్రాంతంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి సంబంధించి కీలక సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి ఐఏఎస్ ని ఖైరతాబాద్ వాటర్ వర్క్స్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు.అణుపురం సొసైటీ ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ ఇబ్బందులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. దీనిపై స్పందించిన వాటర్ వర్క్స్ అధికారులు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రజలకు మౌలిక వసతులు మెరుగుపరచడం తమ ప్రాధాన్యత అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. స్థానిక సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు , బి అర్ ఎస్ పార్టీ నాయకులు రహీం కాలనీ వాసులు రామకృష్ణ రావు భగీరథ్ తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి డివిజన్ లో డ్రైనేజీ సమస్యలపై ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వాటర్ వర్క్స్ ఎండి.అశోక్ రెడ్డి కి వినతి..

### -పాల్గొన్నా నేమూరు మహేష్ గౌడ్..



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చర్లపల్లి డివిజన్ ప్రాంతంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి సంబంధించి కీలక సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి ని ఖైరతాబాద్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు. ఎదుర్కొంటున్న డ్రైనేజీ ఇబ్బందులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ముఖ్యంగా ఐజి సమస్య తీవ్రంగా ఉంది ప్రజలు అనారోగ్యం తో బాధపడుతున్నారు అని సంక్షన్ చేసి పనులు ప్రారంభం చేయాలి అని ఆ సమస్య ను త్వరగా పరిష్కరించాలి అని ఆయన అన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. దీనిపై స్పందించిన వాటర్ వర్క్స్ అధికారులు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు మౌలిక వసతులు మెరుగుపరచడం తమ ప్రాధాన్యత అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. స్థానిక సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రజాక కో- ఆపరేటివ్ చైర్మన్ దాసరి రాజు అజయ్ కుమార్ ప్రమాణ స్వీకారం.. పాల్గొన్నా కాప్రా కుమార స్వామి..



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా తెలంగాణ (రజక) కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గా దాసరిరాజు అజయ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న రజక నేతలు. రజక అభ్యున్నతి గురించి అహర్నిశలు ఆలోచించే డాక్టర్ మునుకుంట్ల సంగం శ్రీనివాస్ హెడ్మాస్టర్ పంజా ఆంజనేయులు, పెద్దాపురం కుమార స్వామి, గుమ్మడి రాజు యాకయ్య, తాడిచెర్ల శ్రీనివాస్ తదితరులు రజక నాయకులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో 44 ఎకరాల్లో భారీ ఫుడ్ ఇండస్ట్రీ




**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సాహం తో , మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి సహకారంతో సంగారెడ్డి కి తరలివచ్చిన పరిశ్రమ.కొండాపూర్ మండలం తొగర్పల్లి, అలియాబాద్ గ్రామం లో కేజేఎస్ పరిశ్రమ కు నేడు శంకుస్థాపన చేయనున్న పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ.స్థానిక యువతకు ఉపాధి -- తెలంగాణ పారిశ్రామికాభివృద్ధికి ఊతం.కాన్ఫెక్షనరీ నుంచి బేవరేజెస్ వరకు విస్తృత ఉత్పత్తుల తయారీ.పాశమైలారం తర్వాత తొగర్‌పల్లిలో మరో భారీ యూనిట్.సంగారెడ్డి నియోజకవర్గంలో మహిళలకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించే మరో భారీ పరిశ్రమ ఏర్పాటు కానుంది. కేజే ఎస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కొండాపూర్ మండలం తొగర్‌పల్లి--అలియాబాద్ ప్రాంతంలో "కేజేఎస్ యూనిట్--" పేరుతో సమగ్ర ఆహార ఉ పానీయాల తయారీ కేంద్రానికి రేపు మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి లు భూమిపూజ చేయనున్నారు.సుమారు రూ.650 కోట్ల పెట్టుబడితో 44 ఎకరాల్లో నిర్మించనున్న ఈ పరిశ్రమ ద్వారా దాదాపు 1,500 మందికి పైగా ప్రత్యక్ష ఉపాధి లభించనుండగా, మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రస్తుతం పాశమైలారం యూనిట్‌లోనే వందలాది మహిళలు పనిచేస్తుండటం విశేషం.సంగారెడ్డి నియోజకవర్గం లో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యం తో ఇక్కడే పరిశ్రమ నెలకొల్పాలని టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి , టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి లు కోరారని, వారి కృషి తోనే పరిశ్రమ స్థాపనకు ముందుకు వచ్చామని పరిశ్రమ ప్రతినిధులు తెలియజేశారు. తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రోత్సాహంతో, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇన్ఛార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి ల సహకారంతో పరిశ్రమ స్థాపనకు వేగం చేకూరిందన్నారు.సంగారెడ్డిని ఫుడ్ ఉ ఎఫ్ ఎం సి జి హబ్‌గా తీర్చిదిద్దే దిశగా అడుగు. కాన్ఫెక్షనరీ, బేవరేజెస్, కాఫీ, న్యూట్రాస్యూటికల్స్, ఫుడ్ ప్రాసెసింగ్ విభాగాలతో ఏర్పడనున్న ఈ యూనిట్ తెలంగాణ పారిశ్రామికాభివృద్ధికి, స్థానిక యువతకు మరియు మహిళలకు ఉపాధి కల్పనలో కీలక పాత్ర పోషించనుంది.సంగారెడ్డి మహిళలకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా పరిశ్రమ రావడం ఒక మహిళ గా ఇది నాకు గర్వ కారణం.టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.సంగారెడ్డి నియోజకవర్గం లో 1500 మహిళలకు ఈ పరిశ్రమ ద్వారా ఉపాధి లభిస్తుండటం సంతోషంగా ఉంది. ఒక మహిళగా ఇది నాకు గర్వ కారణం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకట స్వామి ల సహకారం వల్లనే ఇది సాధ్యమైంది.

# గణేష్ గడ్డ దేవాలయం అభివృద్ధికి కృషి - పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** ఒక కోటి 50 లక్షల రూపాయల సొంత నిధులతో రాజగోపురాల నిర్మాణం.గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక దేవాలయం ఆవరణలో నిర్మించిన మూడు రాజగోపురాలను ఆగస్టు 16వ తేదీన ప్రారంభించబోతున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అదే రోజు ఆలయ శిఖర ప్రతిష్టాపన సైతం నిర్వహించబోతున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం గణేష్ గడ్డ దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పాలక వర్గం, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు, ఆలయ ధర్మకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలిసి ఆలయ అభివృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడికి నాలుగు వైపుల నిర్మిస్తున్న రాజ గోపురాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఒక కోటి 50 లక్షల రూపాయల సొంత నిధులతో వీటిని నిర్మించినట్లు తెలిపారు. ఆలయంలో నిర్మిస్తున్న సాలహారం పనులు మందకొడిగా కొనసాగడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పనుల్లో వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆలయ పురోహితులు, పాలకవర్గం సూచనలతో ప్రారంభోత్సవ తేదీని నిర్ణయించినట్లు తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గుడిని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఆలయానికి అదనపు ఆదాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ హరిప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీలు గాయత్రి పాండు, శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణ యాదవ్, నరసింహారెడ్డి, వెంకన్న, స్థానిక కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, ఆలయ కమిటీ డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దశల వారీగా అన్ని కాలనీలలోని రోడ్లపై ఉన్న చెత్త మరియు మట్టిని తొలగిస్తామని హామి

**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గురు గోవింద్ సింగ్ నగర్ కాలనీలో డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గతంలో పాదయాత్ర చేసినప్పుడు హామీ రోడ్ల మీద పేరుకుపోయిన చెత్త మరియు మట్టి కుప్పలను తొలగించి కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని సి.ఎం.సి అధికారులను ఆదేశించారు. అదే విషయన్ని శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి, అధికారులతో మాట్లాడి గురు గోవింద్ సింగ్ నగర్ కాలనీ లో ఉన్న చెత్త మరియు మట్టిని తొలగించడం జరుగుతుందని వెంకటేష్ గౌడ్ తెలియచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశల వారీగా అన్ని కాలనీలలోని రోడ్లపై ఉన్న చెత్త మరియు మట్టిని తొలగిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, తడిచెత్త మరియు పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని, చెత్తను నాలాలలో గాని, రోడ్లమీద గాని, చెరువులలో గాని వేయవొద్దని ప్రజలకు తెలియచేసారు. సి.ఎం.సి సిబ్బంది మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అగ్రవాసు, మల్లయ్య, ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, ఎస్.ఎఫ్.ఎ మల్లేష్ మరియు వెంకటరెడ్డి, సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ భవాని జ్యువెలరీ షాపును ప్రారంభించిన బీరంగూడ డివిజన్ అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్






**అమీన్ పవాస్తవ తెలంగాణ న్యూస్** రాజస్థానీ మార్వాడి సమాజానికి పూర్తి సహకారం అందిస్తాం.హైందవ సనాతన ధర్మ పరిరక్షణలో మార్వాడి సమాజం పాత్ర ప్రశంసనీయం.పటాన్ చెరు నియోజకవర్గం బీరంగూడ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేట్ గ్రామంలో రాకేష్ శిరివి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ భవాని జ్యువెలరీ గోల్డ్, సిల్వర్ అండ్ డైమండ్ షాప్ ఘనంగా ప్రారంభించిన ఈర్ల రాజు ముదిరాజ్ . ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బీరంగూడ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై షాపును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ, రాకేష్ శిరివి ప్రారంభించిన శ్రీ భవాని జ్యువెలరీ వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కిష్టారెడ్డిపేట్ మరియు పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న రాజస్థానీ మార్వాడి మిత్రులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే హిందూ సనాతన ధర్మ పరిరక్షణ, గోరక్షణ, సామాజిక ఐక్యత కోసం మార్వాడి సమాజం చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. స్థానిక హిందువులను ఐక్యపరిచి సనాతన సంప్రదాయాలను కాపాడటంలో వారి పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు.బీజేపీ నాయకుడిగా ప్రజలకు, వ్యాపార వర్గాలకు, సామాజిక సంస్థలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తానని ఈర్ల రాజు ముదిరాజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జ్యువెలరీ షాప్ యజమాని రాకేష్ శిరివి, బస్వారాం జాట్, పండిత్ పరమేశ్వర్, దీపక్ సొక్ల, గోకుల్ సింగ్, ఓం ప్రకాష్ గెహ్లావత్, లక్ష్మణ్ జార్జ్తో పాటు రాజస్థాన్ గేర్ మండలి సభ్యులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# మెట్రో రైలు లో ప్రయాణించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం



నేపథ్యంలో మొన్న ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించాలని ప్రతి ఒక్కరికి అవగాహన రావాలని వీలైనప్పుడల్లా పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ వాడాలని పిలుపునిస్తూ మెట్రో రైలు లో ప్రయాణించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి , బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్.

# ప్రత్యేక సమగ్ర సవరణ ( SIR) లో ప్రతీ ఒక్కరూ పాల్గొనా- టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ( SIR) ) లో ప్రజలందరూ తప్పక పాల్గొనాలని సూచించారు టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి. సంగారెడ్డి మున్సిపాలిటీ లోని 24 వ వార్డులో SIR పై ఏర్పాటు చేసిన ప్రత్యేక హెల్ప్ డెస్క్ కార్యక్రమం లో ఆమె పాల్గొని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమగ్ర సవరణ పై అపోహాలు వదిలేయాలని కోరారు. దీనివల్ల ఎవరి ఓటు హక్కు కోల్పోరని అన్నారు. రెండు చోట్ల ఓటు హక్కు ఉన్నవారికి ఒకటే దగ్గర ఓటు హక్కు పరిమితం అవుతుంది అన్నారు. సమగ్ర సవరణ వల్ల ఓటర్లలో జవాబుదారీతనం, పారదర్శకత పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కౌన్సిలర్ నవాజ్, సోహైల్, బబ్బు , సంగారెడ్డి తహశీల్దార్ జైరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# నిపుణులుగా ఎదిగి, వృత్తిలో రాణించండి


## గీతం విద్యార్థులకు విభాగాధిపతి ప్రొఫెసర్ సంజీవ్ కుమార్ సూచన



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** ఎంపిక చేసుకున్న రంగంలో నిపుణులుగా ఎదిగి, ఆయా వృత్తులలో మేటివారిగా రాణించాలని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని టెలివిజన్ ప్రసార కోర్సులు, ప్రయోగాత్మక యానిమేషన్, మీడియా నిర్వహణ పద్ధతులు విభాగాధిపతి ప్రొఫెసర్ సంజీవ్ కుమార్ విద్యార్థులకు సూచించారు. పూణేలోని ఎంఐటీ-డబ్ల్యూపీయూ విశ్వవిద్యాలయ సహకారంతో గీతం డీవ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో నిర్వహించిన రెండు వారాల 'జాతీయ విద్యా ఇమ్మర్షన్ కార్యక్రమం' గురువా రంతో ముగిసింది. భవిష్యత్ తరానికి చెందిన మీడి యా నిపుణులను తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొంది ంచిన ఈ కార్యక్రమ ముగింపు వేడుకలో డాక్టర్ సంజీవ్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం యొక్క నిజమైన విలువ కేవలం విద్యాపరమైన వినిమయం లోనే కాకుండా, పాల్గొనేవారి మధ్య ఉన్న జిజ్ఞాస, సహకారం, పరస్పర సంభాషణ స్ఫూర్తిలో కూడా ఉందని అన్నారు. నూతన ఆవిష్కరణలను, అర్థవంతమైన విద్యాపరమైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే వేదికను కల్పించినందుకు ఆయన ఎంఐటీ వర్సిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ చొరవ రెండు సంస్థల మధ్య మరింత బలమైన సహకా రానికి నాంది పలికిందన్నారు.ఎంఐటీ-డబ్ల్యూ పీయూ ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ అను నాయర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో 71 మంది విద్యార్థుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. గీతంతో మరిన్ని సహకార కార్యక్రమాల కోసం తమ సంస్థ ఎదురు చూస్తోందని ఆమె తెలిపారు. విద్యార్థులు ఆయా సెషన్లలో చురుకుగా పాల్గొన్నారని, ముఖ్యంగా ఆచరణాత్మక అభ్యాస అనుభవాలను ఆస్వాదించారని చెప్పారు. మే 1 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించిన ఈ ఇమ్మర్షన్ కార్యక్రమం, విద్యార్థులకు సమకాలీన మీడియా పద్ధతులు, కమ్యూనికేషన్ వ్యూహాలు, డిజిటల్ స్టోరీటెల్లింగ్, పరిశ్రమ ఆధారిత శిక్షణపై విస్తృతమైన అవగాహనను అందించింది. నిపుణుల ఉపన్యాసాలు, కార్యశాలలు, ముఖాముఖి కార్యక్రమాలు, ఆచరణాత్మక అభ్యాస అనుభవాల ద్వారా, విద్యాపరమైన జ్ఞానానికి, వృత్తిపరమైన మీడియా పరిశ్రమ అవసరాలకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చడమే ఈ లక్ష్యంగా ఇది కొనసాగింది.రెండు విద్యా సంస్థల అధ్యాపకులు, ప్రముఖులు ఈ ఉమ్మడి కృషిని ప్రశంసించారు. సామాజిక బాధ్యత కలిగిన, పరిశ్రమకు సిద్ధంగా ఉన్న మీడియా నిపుణులను తీర్చిదిద్దడంలో అనుభవపూర్వక అభ్యాసం, వివిధ రంగాల పరిజ్ఞానం, విద్యా భాగస్వామ్యాల ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు. తమ ప్రతిస్పందనలో విద్యార్థులు ఈ కార్యక్రమం గురించి సానుకూల స్పందనను పంచుకున్నారు. ముఖ్యంగా ప్రయోగాత్మక యానిమేషన్ తరగతులు, మోషన్ గ్రాఫిక్స్ సెషన్లు, ఆడియో ప్రొడక్షన్-సౌండ్ డిజైన్ కార్యశాలలు, అలాగే పీసీఆర్ గదిలో మూడు ప్రాజెక్టులను రూపొందించిన ప్రత్యక్ష అనుభవాన్ని వారు ప్రశంసించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన రెండు లఘు వీడియోలను కూడా ప్రదర్శించారు.ఇందులో పాల్గొన్నవారు తమ అభ్యాస అనుభవాలను సమీక్షించుకోవడంతో వీడ్కోలు కార్యక్రమం ముగిసింది. అనంతరం సామూహిక ఛాయాచిత్రాల (గ్రూపు ఫోటో) కార్యక్రమం జరిగింది.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** బొబ్బిలిగామ గ్రామం లోని పిన్నకుంట చెరువు కట్ట వెడల్పు పనులను ప్రారంభించిన నిర్మల జగ్గారెడ్డి.సదాశివపేట మండలం బొబ్బిలిగామా, ఆత్మకూరు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. బొబ్బిలి గామ గ్రామంలో 7.5 లక్షలతో చేపడుతున్న పిన్నకుంట చెరువు కట్ట వెడల్పు పనులను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం బొబ్బిలి గామ, ఆత్మకూరు గ్రామం లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సిద్దన్న, మండల పార్టీ అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మెన్ రత్నాకర్ రెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మెన్ కోల్కుర్ మాణిక్ రెడ్డి, బొబ్బిలిగామ మాజీ సర్పంచ్ గోపాల్, సేవాదళ్ చైర్మెన్ సందీప్ కులకర్ణి, ఏటిగడ్డ సంఘం మాజీ చైర్మెన్ నర్సింలు, పాల్గొన్నారు.

# అభిమానుల మధ్యలో పెళ్లిరోజు జరుపుకున్న పిఎంఆర్





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** జనం మెచ్చిన నాయకుడు, జన శ్రామికుడు, అన్న అంటే నేను అన్నా అనే నాయకుడు, పెళ్లిరోజు వేడుకలను అభిమానుల మధ్యలో జరుపుకున్న నాయకుడు పీఎంఆర్. పెళ్లిరోజు సందర్భంగా పులి మామిడి రాజు మమత దంపతులకు అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మరియు సంగారెడ్డి నియోజకవర్గం లోని ప్రజలు వివిధ ప్రాంతాలలో పిఎమ్ఆర్ పెళ్లిరోజు వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించుకున్నారు. పీఎంఆర్ అభిమానులు మందిరంలలో పీఎంఆర్ దంపతుల పేరు మీదుగా పూజలు నిర్వహించి అనంతరం వారి పేరు మీదుగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఎంఆర్ అభిమానులు మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గంలోనీ ప్రజలకే కాకుండా వివిధ ప్రాంతాల వారికి కూడా ఆర్థిక సహాయ సహకారాలు చేసిన వ్యక్తి పీఎంఆర్ అని, అభిమానుల అండగా ఎప్పుడు ఫోన్ చేసిన కూడా స్పందించే నాయకుడని, అభిమానుల కోసం పరితపించే వ్యక్తి అని అభిమానులు వ్యక్తం చేశారు.

# శ్రీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కెపిహెచ్బి డివిజన్ మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు





**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** సర్దార్ పటేల్ నగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద జరుగుతున్న బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు లో పాల్గొన్నారు.ఆలయ చైర్మన్ కృష్ణారెడ్డి వారికి స్వాగతం పలుకుతూ బ్రహ్మోత్సవాల వివరాలను ఆయనకు తెలిపారు.మందడి శ్రీనివాసరావు స్వామి వారిని దర్శించుకున్నారు అంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో ఘనంగా, అంగరంగ వైభవంగా ఈ బ్రహ్మోత్సవ వేడుకలు నిర్వహిస్తూ ప్రతిరోజు ఎంతమంది వస్తే అంత మందికి అన్నదానం చేయడం చాలా గొప్ప విషయమని ఆ ఏడుకొండలవాడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# పటాన్ చెరు నియోజకవర్గం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించండి-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** పటాన్ చెరు నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. గురువారం సాయంత్రం సంగారెడ్డి లోని కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా 2025-2026 సంవత్సరానికి సంబంధించిన స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా చేపట్టబోయే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని వడకపల్లి కోట అభివృద్ధి కోసం హెచ్ఎండిఏ అధికారులతో చర్చించడం జరిగిందని.. రెవెన్యూ శాఖ తరపున ఎన్ఓసి జారీ చేయాలని కోరారు. హెచ్ఎండిఏ నిధులతో కోటను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్.. ప్రజోపయోగ కార్యక్రమాలకు ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. ఈ సమావేశంలో అమీన్ పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



# శర్వానంద్ కు జోడీగా మాజీ మిస్ ఇండియా బ్యూటీ



టాలీవుడ్‌లో గత కొంతకాలంగా మిడ్‌రేంజ్ హీరోల్లో అత్యంత స్ట్రాంగ్ కంబ్యాక్ అందుకున్న హీరోగా శర్వానంద్ పేరు బలంగా వినిపిస్తోంది. ఒకప్పుడు కంటెంట్ బేస్డ్ సినిమాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న శర్వా, ఇప్పుడు కమర్షియల్ ఎంటర్‌టైన్‌మెంట్ వైపు అడుగులు వేస్తూ వరుస విజయాలతో కొత్త దూకుడు చూపిస్తున్నారు. ముఖ్యంగా నారీ నారీ నడుమ మురారి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆయన మార్కెట్ గణనీయంగా పెరగడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇదే సమయంలో ఆయన తర్వాతి సినిమాల ఎంపిక కూడా ఇప్పుడు ట్రేడ్ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. ప్రస్తుతం సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియడ్ డ్రామా భోగి షూటింగ్‌లో బిజీగా ఉన్న శర్వానంద్, మరోవైపు డైరెక్టర్ శ్రీను వైట్లతో చేయబోయే కొత్త ప్రాజెక్ట్‌తో మరింత ఆసక్తిని పెంచుతున్నారు. ఒకప్పుడు వరుస బ్లాక్‌బస్టర్లతో టాలీవుడ్‌లో కామెడీకి కొత్త ట్రెండ్ సెట్ చేసిన శ్రీను వైట్ల, ఈసారి పూర్తిగా భిన్నమైన కాన్సెప్ట్‌తో తిరిగి ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఆయన స్టైల్ హిలేరియస్ కామెడీకి టైమ్ ట్రావెల్ ఎలిమెంట్ జతకావడం ఇప్పుడు ఇండస్ట్రీలో ప్రత్యేక చర్చకు కారణమైంది. ఇప్పటివరకు టైమ్ ట్రావెల్ నేపథ్యంలో వచ్చిన తెలుగు సినిమాలు ఎక్కువగా సీరియస్ ట్రీట్‌మెంట్‌తో సాగగా, ఈసారి పూర్తి వినోదాత్మక కోణంలో కథను డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.ముఖ్యంగా శర్వానంద్ కామిక్ టైమింగ్, ఎమోషనల్ పెర్ఫార్మెన్స్ ఈ కథకు పెద్ద ప్లస్ అవుతాయని మేకర్స్ భావిస్తున్నారట. తొలుత ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించాలనుకున్నప్పటికీ, తర్వాత ఈ బాధ్యతను నిర్మాత అనిల్ సుంకర స్వీకరించడం విశేషం. ఇప్పటికే నారీ నారీ నడుమ మురారితో సక్సెస్ అందుకున్న శర్వా–అనిల్ సుంకర కాంబో మరోసారి రిపీట్ అవుతుండటంతో బిజినెస్ వర్గాల్లో కూడా ఈ సినిమాపై పాజిటివ్ బజ్ కనిపిస్తోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌లో హీరోయిన్ ఎంపిక ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ డిస్కషన్‌గా మారింది. మొదట స్టార్ హీరోయిన్ల పేర్లు వినిపించినా, ఇప్పుడు మిస్ ఇండియా రన్నరప్ మానస వారణాసి పేరు బలంగా వినిపిస్తోంది. ఇటీవల కపుల్ ఫ్రెండ్లీ సినిమాతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న మానస, వరుస ఆఫర్లతో టాలీవుడ్‌లో ఫాస్ట్‌గా ఎదుగుతోంది. ముఖ్యంగా ఆమె స్క్రీన్ ప్రెజెన్స్, ట్రెడిషనల్ లుక్‌తో పాటు మోడ్రన్ అప్పీల్ ఉండటం ఈ ప్రాజెక్ట్‌కు ప్లస్ అవుతుందని టాక్. ఒకవేళ ఈ కాంబినేషన్ ఫైనల్ అయితే శర్వానంద్‌కు పూర్తిగా ఫ్రెష్ పెయిరింగ్ దొరికినట్లే అవుతుంది. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ చివరి దశలో ఉండగా, జులై 2026 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించే ప్లాన్‌లో మేకర్స్ ఉన్నారు. వచ్చే సంక్రాంతి సీజన్‌ను టార్గెట్ చేస్తూ ఈ సినిమాను భారీ స్థాయిలో విడుదల చేయాలని చూస్తున్నారని సమాచారం. కామెడీ, టైమ్ ట్రావెల్, ఫ్రెష్ కాస్టింగ్ కలయికతో వస్తున్న ఈ సినిమా శర్వానంద్ కెరీర్‌లో మరో కీలక మలుపుగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## దళపతి ని ఎరగా వేసి స్టార్ సింగర్ ని దించాలన్నది ప్లానా

బాలీవుడ్ గాయకుడు , నటుడు దిల్జీత్ దోసాంజ్ మేనేజర్ గుర్ ప్రతాప్ సింగ్ కాంగ్ నివాసం వద్ద కర్నాల్‌లో జరిగిన కాల్పుల ఘటన పంజాబ్ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ ఘటనపై విచారణ కొనసాగుతుండగానే లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ దాడికి బాధ్యత వహిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం సంచలనంగా మారింది. హర్యానా పోలీసులు ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్నా? మేనేజర్ కుటుంబం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ఫిర్యాదు అందలేదని కర్నాల్ ఎస్పీ నరేంద్ర బిజర్నియా వెల్లడించారు. ఈ ఘటనపై పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ స్పందిస్తూ సంచలన ఆరోపణలు చేశారు.దిల్జీత్ దోసాంజ్‌ను రాజకీయాల్లోకి రావాలని బీజేపీ తీవ్రంగా ఒత్తిడి చేస్తోందని ఆయన ఆ ప్రతిపాదనను తిరస్కరించడం వల్లే ఇలాంటి దాడులు జరుగుతున్నాయని మాన్ పేర్కొన్నారు. ఒక కళాకారుడిని బలవంతంగా రాజకీయాల్లోకి లాగడం కోసం ఆయన సిబ్బందిని లక్ష్యంగా చేసుకోవడం అత్యంత దారుణమైన రాజకీయమని మండిపడ్డారు. దిల్జీత్ తన వృత్తిని కళను ప్రేమిస్తాడని ఆయనపై ఇలాంటి ఒత్తిళ్లు తేవడం సరికాదని హితవు పలికారు. ప్రజాదరణ పొందిన సెలబ్రిటీలను రాజకీయాల్లోకి తీసుకురావడం ద్వారా ఆయా పార్టీలు తమ బలాన్ని పెంచుకోవాలని చూస్తాయని ముఖ్యమంత్రి వివరించారు.తమిళ నటుడు విజయ్ రాజకీయాల్లోకి రావడం వెనుక ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్‌ను ఉదాహరణగా చూపుతూ దిల్జీత్ విషయంలో కూడా కొన్ని శక్తులు అదే ఆశిస్తున్నాయని విశ్లేషించారు. దిల్జీత్‌కున్న అంతర్జాతీయ స్థాయి గుర్తింపు , ప్రభావం వల్ల ఆయన్ని రాజకీయ ముఖచిత్రంగా మార్చాలనే ప్రయత్నాలు గట్టిగా జరుగుతు న్నాయని అర్థమవుతోంది.

## చివరి షెడ్యూల్‌కు చేరుకున్న 'మండాడి'



కోలీవుడ్ నటుడు సూరి, టాలీవుడ్ హీరో సుహాస్ కలయికలో రూపొందుతున్న బహునటుల చిత్రం 'మండాడి'. మతిమారన్ పుగళేంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం మత్స్యకారుల జీవితాల నేపథ్యంలో సాగే ఉత్కంఠభరిత క్రీడా-యాక్షన్ కథగా రూపుదిద్దుకుంటోంది. ఈ చిత్రంలో మహిమా నంబియార్ కథానాయికగా నటిస్తుండగా, సీనియర్ నటుడు సత్యరాజ్, రవీంద్ర విజయ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఎల్రెడ్ కుమార్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ చివరి దశకు చేరుకున్నట్లు సమాచారం. తాజా సమాచారం మేరకు, ఈ చిత్రాన్ని ఆగస్టు 13న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్రబృందం యోచిస్తున్నట్లు తెలిసింది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794